ఖరీఫ్‌లో కరువు.. రబీ ప్రశ్నార్థకం..!

ఎండిన పంటలు పట్టించుకోని పాలకులు.. గత పదేళ్లుగా వర్షాకాలంలో మొదటిసారి ఎండిన పంటలు

చిన్నంబావి, నవంబరు 17 ప్రభాతవార్త : శ్రీశైలం ప్రాజెక్టు మునకలో సర్వం కోల్పోయి దిగువ ప్రాంతానికి వచ్చిన నిర్వాసిత గ్రామాలకు హక్కుగా రావాల్సిన జూరాల సాగునీరు అందకపోవడంతో కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని జూరాల, భీమా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందక వర్షాకాలం అయినప్పటికి ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ఉల్లి, మొక్కజొన్న, మిరప, వరి తదితర పంటలకు సాగునీరు అందక సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టు పంటలు ప్రశ్నార్థకంగా మారింది. చిన్నంబావి మండల పరిధిలో కనీస చెరువులను తలపించే రిజర్వాయర్లు లేక, కాలువల ద్వారా వారబందీ పద్ధతలో సాగునీరు అందిస్తూ వస్తున్నారు. గతంలో ఖరీఫ్‌లో పుష్కలంగా సాగునీరు అందేది, ప్రస్తుతం వర్షాకాలంలోనే కాలువ ద్వారా సాగునీరు అందక, పంటలు సాగు చేయలేని పరిస్థితి దాపురించింది. ఇప్పటికే ప్రారంభమైన రబి పంటకు సాగునీరు రావడం లేదు. దీంతో భూగర్భ జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించింది. ఉమ్మడి మండలంలో ఉన్న రైతులకు జూరాల ప్రాజెక్టు ద్వారా గోపాల్‌దిన్నె రిజర్వాయర్ నుండి అందాల్సిన నీళ్లు అందకపోవడంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు గ్రామాలకు నీళ్లు అందక వర్షాకాలంలో, వేసవికాలంలో పంటలు పండే పరిస్థితి లేదు. ఇప్పటికే ప్రభుత్వం స్పందించి కర్ణాటక ఆటమట్టి డ్యామ్ నుంచి ప్రభుత్వం ఇండెంట్ పెట్టి నీళ్లు అడగాల్సిన ప్రభుత్వం చోద్యం చేస్తోంది. పాలకులు ఎన్నికల హడావుడిలో పడి పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎన్నికల కాలం పైగా రైతులకు సాగునీరు అందకపోవడంతో మండలానికి ప్రచారం కోసం విచ్చేసే వివిధ పార్టీల నేతలకు రైతుల ద్వారా వ్యతిరేకత మొదలైంది. సుమారు 20 వేల ఎకరాల్లో పంటలు ప్రశ్నార్థకంగా మారడంతో ఈ సంవత్సరం రెండు పంటలు పండక కరువు తాండవిస్తోంది. ఏదేమైనా సకాలంలో సాగునీరు అందించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాగునీరు అందక ఎండిన వరి పంటలు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి..

జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 17,ప్రభాతవార్త : ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం చిట్యాలలోని ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి అందించే, డిస్ట్రిబ్యూషన్ కిట్లను రాండమైజ్ గా అధికారులు చెక్ చేసి పోలింగ్ ఏజెంట్ హ్యాండ్ బుక్, స్టేషనరీ కిట్, అడ్రస్ టాగ్స్, పోస్టర్స్, బ్యానర్, అన్ని రకాల ఎలక్షన్ మెటీరియల్ సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి పి ఓ (పిఓ), ఏ పి ఓ (ఏపిఓ)లు ఎన్నికల సిబ్బంది వచ్చినప్పుడు, రూట్లా వారీగా కౌంటర్ క్రమం పద్ధతి లో ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది కి భోజన సదుపాయాల ఏర్పాట్లను చూడాలని, వాహనాల పార్కింగ్, రవాణా లో ఎలాంటి ఇబ్బంది జరగకుండా రూట్ ల వారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, ఆర్డిఓ పద్మావతి, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలి..

రేపటిలోగా మార్పులు చేర్పులు పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 17 ప్రభాతవార్త : శాసనసభ ఓట్ల లెక్కింపుకు ఎంపిక చేసిన జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాల హాల్స్, స్ట్రాంగ్ రూములలో అవసరమైన మార్పులు, చేర్పులు ఉన్నట్ల యితే ఆదివారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ హర్షవర్ధన్‌తో కలిసి జయప్రకాష్ నారాయణ్ ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ దేవరకద్ర, మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలు అదేవిధంగా స్ట్రాంగ్ రూములుగా ఎంపిక చేసిన హాల్స్‌లో ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే ఆదివారంలోగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాలలోకి వచ్చే అభ్యర్థులు, వారి ఏజెంట్లు, అదే విధంగా కౌంటింగ్ అధికారులు, సిబ్బంది, మీడియా తదితరుల కోసం వేర్వేరుగా దారులు ఏర్పాటు చేయాలని, భారికేడ్లు ఏర్పాటు చేయాలని, వాహనాలు నిలిపేందుకు కౌంటింగ్ కేంద్రానికి దూరంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్‌రూమ్‌లు పూర్తి కట్టుదిట్టంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్, పంచాయతీరాజ్ ఈఈ నరెందర్, డిఆర్ఓ జెవివి రవికుమార్, అడిషనల్ ఎస్పీ రమణారెడ్డి, పంచాయతీరాజ్ డిఈ విష్ణు, మహబూబ్‌నగర్ ఏఆర్ఓ నాగార్జున, జడ్చర్ల ఏఆర్ఓ శ్రీనివాస్, దేవరకద్ర ఏఆర్ఓ బ్రహ్మంగౌడ్ తదితరులు ఉన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న రవినాయక్

హోరా హోరీ ప్రచారాలు.. ప్రజలు బేజారు..!

- హాట్రిక్ సాధించాలని ఆల తపన..
- బోణి కొట్టాలని జీఎంఆర్ తండ్లాట..
- విజయం కోసం కొండా ఆరాటం..
- పోరులో మేమున్నామంటూ బీఎస్పీ,డీఎస్పీ,పీఏపీల పోరాటం..
- మరో పది రోజులకు ముగియనున్న ప్రచారం..

భూత్పూర్,నవంబర్ 17,ప్రభాతవార్త : దేవరకద్ర అసెంబ్లీ స్థానం కోసం ఆయా పార్టీల అభ్యర్థులు ఆరాటపడుతున్నారు. ఒకరిని మించి వేరొకరు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. హోరీ హోరి ప్రచారాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మరో పదమూడ్రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గ్రామాలు, పట్టణాలు, పల్లెలు, తండాలలో ప్రచార జోరు రోజురోజుకు ఎక్కువౌవుతోందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది. ముఖ్యంగా అధికార పార్టీ బీఆర్ఎస్ తరఫున అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మూడోసారి విజయం సాధించి హాట్రిక్ సాధించాలని ఆరాటపడుతూ ఆపరేషన్ ఆకర్శ్ పేరిట ఇతర పార్టీల నేతలు, కార్యకర్తల్ని తమ పార్టీలో చేర్చుకుంటూ ఓటు బ్యాంకును పెంచుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీ, టిడిపి నాయకులు, కార్యకర్తల్ని తన వైపు మళ్లించుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర కార్యదర్శుల్ని బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారు. వీరితో పాటు కొన్ని సంఘాలు, కమ్యూనిటీల నాయకులు, సభ్యుల్ని కలిసి వారిని తమ పార్టీలో చేర్చుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహ్మద్ సాధిక్‌లను బీఆర్ఎస్‌లో చేర్చుకుని వారికి గులాబీ కండువా కప్పారు. బీజేపీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు పులగుర్ల మల్లేష్‌కు గులాబీ కండువా కప్పారు. ముదిరాజ్, మత్స్యకార సంఘాల నాయకులు, సభ్యుల్ని బీఆర్ఎస్‌లో చేర్చుకుని ఓటు బ్యాంకును పదిలపర్చుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తరపున దేవరకద్ర అసెంబ్లీ బరిలో ఉన్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) బీఆర్ఎస్‌కు ధీటుగా ప్రతి పల్లె, ప్రతి తండాను సైతం వదలకుండా విస్తృత ప్రచారం చేస్తున్నారు. హోరా హోరి ప్రచారాలతో రాత్రి పొద్దుపోయే దాకా (రాత్రి పది గంటలవరకు) నిర్విరామ ప్రచారం నిర్వహిస్తున్నారు. రెండు దఫాలుగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని, తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని తమ అధినేత రాహుల్‌గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రయోగిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ఆయా మండల పార్టీల అధ్యక్షుల్ని కూడగట్టుకుని స్థానిక నేతలతో ప్రచారాన్ని జీఎంఆర్ ముమ్మరం చేస్తున్నారు. ఇక బీజేపీ నుంచి దేవరకద్ర అసెంబ్లీ బరిలో తొలిసారి పోటీ చేస్తున్న కొండా ప్రశాంత్‌రెడ్డి కూడా తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతవరకు కాంగ్రెస్‌లో రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన కొండ కాంగ్రెస్ నుంచి టికెట్‌ను ఆశించి టికెట్ దక్కకపోవడంతో నిరాశచెంది బీజేపీలో చేరి పార్టీ టికెట్‌ను దక్కించుకున్నారు. కొండా తన ప్రచారాన్ని ఇప్పుడిప్పుడే వేగవంతం చేస్తున్నారు. వీరితో పాటు బీఎస్పీ నుంచి సంతోష్‌రెడ్డి, ప్రజా ఏక్తా పార్టీ నుంచి భూత్పూర్‌కు చెందిన గడ్డం ఎల్లప్ప, ధర్మ సమాజ్ పార్టీ నుంచి కర్వెనకు చెందిన జంగయ్య ముదిరాజ్, స్వతంత్ర అభ్యర్థిగా భూత్పూర్ మండలం పాతమొల్గరకు చెందిన మందడి వెంకటనర్సింహ్మారెడ్డి పోటీ పడుతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు బీజేపీ, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల ప్రచార జోరులో ప్రజలు బేజారవుతున్నారు. చెవులు గిల్లుమనే డీజేలు, మైక్‌ల ధ్వని తరంగాలతో సామాన్యులు పరేషాన్ అవుతున్నారు.

రోజు వారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలపై ప్రత్యేక దృష్టి సారించాలి...

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 17 ప్రభాతవార్త: ఎంసీఎంసీ సెల్ ద్వారా రోజు వారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను పక్కగా గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని జీ1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు వారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతులు లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అలాగే షాటిలైట్ చానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తి స్థాయి లో రికార్డు చేయాలని సూచించారు. వార్త పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ చానెలులు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతులు పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై నిఘా, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కలెక్టర కోరారు. కార్యక్రమంలో ఎంసీఎంసీ సిబ ంది తదితరులు ఉన్నారు.

ఎంసీఎంసీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ఫిర్యాదులు ఎన్నికల పరిశీలకులకు పంపాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,నవంబరు 17 ప్రభాతవార్త : శుక్రవారం ఎన్నికల కంట్రోల్ రూమ్ టీం సభ్యులతో విడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులను ఎన్నికల పరిశీలకులకు రిపోర్టు పంపాలని సీజ్ అయిన వివరాలను ఆన్‌లైన్‌లో తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ రిపోర్టును ప్రతిరోజు పంపాలన్నారు. ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో సీజ్ అయిన మద్యం వివరాలను పంపాలని, ఎక్సైజ్‌శాఖ మద్యం సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా పట్టుబడితే కేసునమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్, అడిషనల్ డిఆర్‌డిఓ, డిఎల్‌పిఓ, డిసిఓ, డిపిఆర్‌ఓ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌డే రిస్క్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి శిక్షణ..

పాల్గొన్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట ప్రతినిధి,నవంబరు 17 ప్రభాతవార్త : శుక్రవారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎన్నికలమాస్టర్ ట్రైన్ మైక్రో అబ్జర్వర్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్స్‌పోల్ డే రోజు రిస్క్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి ఎలా శిక్షణ ఇవ్వాలి అనే అంశపై ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20న పోస్టల్ బ్యాలెట్లు నారాయణపేట, మక్తల్‌కు సిద్ధం చేసుకోవాలన్నారు. 21న ఓపిఓలకు ఓరియంటేషన్ శిక్షణ ఉంటుందని తెలిపారు. 25,26 తేదీలలో పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 28న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఓపెన్ చేస్తారని కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి కావలసిన శిక్షణ తరగతుల కొరకు మాస్టర్ ట్రైనర్లను నియమించి పలు దఫాలుగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్ర, ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్, అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్..!

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపి మంద జగన్నాథం

మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపి మంద జగన్నాథం ఆయన తనయుడు మంద శ్రీనాథ్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాజీనామా లేఖ

ఇటిక్యాల,నవంబరు17 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గం కొండేరుగ్రామానికి చెందిన నాలుగుసార్లు ఎంపిగా పనిచేసిన ఢిల్లీఅధికార ప్రతినిధి, మాజీఎంపి మందజగన్నాథం, ఆయన తనయుడు అలంపూర్ నియోజకవర్గ మాజీ టిఆర్ఎస్‌పార్టీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధిభవన్‌లో ప్రతిఒక్క కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, అలంపూర్ కాంగ్రెస్‌అభ్యర్థి సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారిని సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన మాజీఎంపి మందజగన్నాథం 2012వ సంవత్సరంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి మన రాష్ట్ర సాధనకోసం కెసిఆర్ వెంట నడిచి పోరాడుతూ లోక్‌సభలో తెలంగాణ బిల్లు పాస్ అవుతున్న సమయంలో సీమాంధ్ర ఎంపిలతో పోరాడి వ్యక్తిగా అదేవిధంగా తెలంగాణలో నాలుగుసార్లు ఎంపిగా పని చేసిన అనుభవం ఉన్న నేతగా రాష్ట్రంలో మంద జగన్నాథ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 13 సంవత్సరాలుగా కెసిఆర్ ఆదేశాలకు, పార్టీ పటిష్టత కోసం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధి అలాగే సొంత నియోజ కవర్గమైన అలంపూర్ నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో టికెట్ ఇవ్వకున్నా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకోసం పనిచేశారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కూడా మంద జగన్నాథం కుటుంబానికి టికెట్ ఇస్తామని చెబుతూ వచ్చి చివరకు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి తన మద్దతుదారుడికి టిక్కెట్ ఇవ్వడతో మంద జగన్నాథం పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ వారితో చర్చలు జరిపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నీకు ప్రాధాన్యత ఉంటుందని చర్చలు జరిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు శుక్రవారం గాంధీభవన్‌లో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిల సమక్షంలో గాంధీభన్‌లో కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపి మందజగన్నాథం, ఆయన తనయుడు మందశ్రీనాథ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీలో చేరడం వల్ల రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధి అలాగే అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలం పెరిగి అభ్యర్థుల గెలుపుకోసం అవకాశాలు ఉన్నాయని మంద జగన్నాథం అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది.

ఢిల్లీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా... ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన క్యాబినెట్ హోదా పదవికి శుక్రవారం తన పదవికి ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం రాజీనామా చేసినట్లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ పంపినట్లు మాజీ ఎంపి మంద జగన్నాథం తెలిపారు.

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం

పోటీలో 18 మంది అభ్యర్థులు..!

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, నవంబరు 17 ప్రభాతవార్త : నామినేషన్ల ఉపసంహరణ అనంతరం జిల్లాలోని 2 అసెంబ్లీ నియోజకవర్గాలలో 18 మంది పోటీలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో శాసనసభ ఎన్నకలు శాంతియుత వాతావరణంలో, స్వేచ్ఛగా నిర్వహించేందుకు గాను చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఓటర్లు ఓటు వేసేందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మక్తల్ నియోజకవర్గంలో 11 మంది నారాయణపేట నియోజకవర్గంలో 7 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రారంభమైందన్నారు. ఈనెల 25 వరకు ఓటరు స్లిప్పులను అందజేయడం జరుగుతుందని, ఓటర్లు ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తింపుగా చూయించి ఓటు వేయాలని కోరారు. పోలింగ్‌కు సంబంధించి 3 వేల ప్రభుత్వ ఉద్యోగులు పిఓ,ఏపిఓ,ఓపిఓ సేవలు అందించే వారికోసం పోస్టల్ బ్యాలట్ ఇవ్వడం జరిగిందని, రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో ఓటుహక్కు ఉండే నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, ఫెసిలిటేషన్ కేంద్రంలో మాత్రమే పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న వారు ఓటుహక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని, పోలీసులు, డ్రైవర్లు ఇతర అత్యవసర సర్వీసుల వారికి ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్‌లో సౌకార్యాలు ఏర్పాటు చేశామని ముఖ్యంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించామని, సెక్టోరల్ అధికారులను ఎఫ్ఎస్‌టి బృందాలు, ఎస్ఎస్‌టి బృందాలు, వివిస్టీ, వివిటి బృందాలు, మూడు సహాయ వ్యయ పరిశీలకులు, ఎంసిసి బృందాలు, ఒక ఎంసిఎంసి, జిల్లా స్థాయిలో ఎన్నికల వ్యయ నిర్వహణకు సంబధించి ఒక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇవే కాకుండా ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వీటితో పాటు అన్ని రకాల ఫిర్యాదులను సి విజిల్ ద్వారా 100 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని, 1950 కాల్ సెంటర్ ద్వారా కూడా ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని 183 కాల్స్ వచ్చాయని తెలిపారు. సోషల్ మీడియా, ఎంసిఎంసి ద్వారా వచ్చే అన్ని రకాల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సువి ఆప్ ద్వారా 293 సింగిల్ విండో పద్ధతిలో అన్ని రకాల అనుమతులను ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి వరకు 42 వాహనాలపై కేసు నమోదు చేయడం 95 వేల ఫైన్ వేయడం జరిగిందన్నారు. 121395.48 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామని ఎంసిసి వయోలేషన్ 12 ఎఫ్ఐఆర్ అయినవి అన్నారు. డిపిఆర్ఓ రషీద్ తదితరులున్నారు.

అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా

బిజెపి మేనిఫేస్టో ఉంటుంది:డికె అరుణమ్మ

గద్వాలప్రతినిధి నవంబర్17 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో విలేకరుల సమావేశం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మేళ్ల చెరువు క్రాస్ రోడ్డు , మార్కెట్ యార్డు వెనుక గద్వాలలో జరిగే సకల జనుల విజయసంకల్ప బహిరంగ సభకు కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షా, కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షుడు, కిషన్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సభలో మేనిఫేస్టో ప్రకటిస్తారని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకెళ్తుందని అన్నారు. నిరుపేద ప్రజలకు ఆర్థికంగా సమాన గౌరవాన్ని పెంపొందించే విధంగా విద్య వైద్యం, రైతులందరికి, మహిళలకు నిరుద్యోగులకు పెద్దెత్తున మేలు చేకూరే విధంగా కార్యక్రమాలు తీసుకువచ్చిందని అన్నారు. యువతకు ఉపాధి ప్రణాళిక బద్ధంగా భారతీయ జనతా పార్టీ విజయల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ బీసీలకు బహుజనలకు ము

తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగికి కేంద్ర ప్రభుత్వ కొలువు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఉపసారథి శంకర్

శ్రీరంగాపురం మండలం, నవంబర్ 17,ప్రభాతవార్త: మండలంలోని జానం పేట గ్రామ నివాసి అయిన ఉపసారతి వెంకటయ్య సత్యమ్మల మూడవ కుమారుడు ఉపసారతీ శంకర్ ఇటీవల యుపిఎస్‌సి నిర్వయించిన పరీక్షలలో ఉత్తీర్ణులు అయి కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ,మధ్య తరగతి పరిశ్రమల శాఖల్లో అసిస్టెంట్ డైరెక్టర్ గ్రేడ్2 ఉద్యోగాన్ని సంపాదించాడు.శంకర్ ఇదివరకే 2019 నుంచి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల ప్రణాళిక,గణాంక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలో సేవలు అంది స్తున్నారు. ఈ నెల 16వ తేదీన సెలక్షన్‌కి సంబంధించిన తుది ఫలితాల ఈమెయిల్‌ను యుపిస్‌సి వారు ఉపసారథి శంకర్ వ్యక్తిగత ఈమెయిల్‌కి పంపడం తోతన భార్య పావని,వారి కుటుంబ సభ్యులు బాలరాజు, లక్ష్మి నారాయణ, శిరీష, అఖిల,శివ,నిఖిల్,ఈశికతో పాటు బంధువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి డ్రాయింగ్ పోటీలను అక్షర ఎంపిక

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన ఎన్.అక్షర

వనపర్తి క్రైం,నవంబర్ 17,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని చాణిక్యహై స్కూల్లో తొమ్మిదవ తరగతికి చెందిన ఎన్.అక్షర విద్యార్థిని విజువల్ ఆర్ట్స్ టుడే డ్రాయింగ్ కాంపిటీషన్ లో తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయిక్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాజిపాల్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా శాఖ,సమగ్ర శిక్షణ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో మండల,జిల్లా స్థాయి పోటీలలో ఎన్.అక్షర పాల్గొని మొదటి బహుమతి పొందిందన్నారు.గురువారం హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ 2023 పోటీలలో 33 జిల్లాల నుంచి అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారని వీరిలో ఎన్.అక్షర అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడలను ఎంపికైందన్నారు.జాతీయ స్థాయిలో జరిగే క్రీడలలో మంచి ప్రతిభను కనబర్చి రాష్ట్రానికి,జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆకాక్షించారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

వీపనగండ్ల,నవంబర్ 17,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం శుక్రవారం ప్రారంభించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రజిత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరి ధాన్యం అయితే 2183/ రూపాయల మద్దతు ధర ప్రభుత్వం రైతు బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తుందని తెలియజేశారు. అదే విధంగా రైతులు మధ్యవర్తులను,దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వరి ధాన్య కొనుగోలు కేంద్ర ఇంచార్జ్ జె.మధు, ఆరో వార్డు మెంబర్ ఎల్లయ్య హమాలీలు,రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలో చిన్నపొర్ల విద్యార్థికి ప్రథమ స్థానం

విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

ఉట్కూర్,నవంబరు17 ప్రభాతవార్త : జిల్లా సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో ఉట్కూర్ మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలకు చెందిన అర్చన ప్రథమ స్థానం సాధించి రూ. 3 వేల నగదు బహుమతి జిల్లా విద్యాశాఖ సిబ్బంది పద్మానళిని,శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకుంది. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం పట్ల విద్యార్థిని ప్రతిభకు కృషిచేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నరసింహను గ్రామప్రజలు రవిందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం అభినం దించారు.

మైనార్టీ డిక్లరేషన్ పాంప్లెట్స్ విడుదల

అడ్డాకుల,నవంబరు17 ప్రభాతవార్త: మండల కేంద్రంలో జామె మసీదులో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మైనార్టీ డిక్లరేషన్ పాంప్లెట్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేల్ కో ఆర్డినేటర్ షఫి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మైనార్టీల సంక్షేమానికి నాలుగు కోట్ల రూపాయలు పెంచడంతో పాటు ప్రత్యేక మైనార్టీ సబ్‌ప్లాన్ నిరుద్యోగ మైనార్టీ యువతీ, యువకులకు సబ్సిడి రుణాల సౌకర్యం కల్పించేందుకు 1000 కోట్లు అందిస్తుంది. విద్య, ఉపాధి సమానత్వం పట్ల అబ్దుల్ కలాం గిఫ్ట్ ఎడ్యుకేషన్ స్కీం ద్వారా ఎంఫిల్ పూర్తి చేసిన ముస్లిం మైనార్టీ యువతీ యువకులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుంది. మసీదు ఇమామ్ మౌజన దర్గా సేవలకు నెలకు రూపాయలు పదివేల నుంచి 12 వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తుంది. రాష్ట్ర మైనార్టీ చట్టం క్రింద వక్ఫ్‌బోర్డు భూములు ఆస్తుల రికార్డులను డిజిటలైజ్ మైనార్టీ స్మశాన వాటికలను పరిరక్షించడంతో పాటు భూమిని కేటాయించడం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మైనార్టీ కుటుంబానికి ఇంటిస్థలం ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు అందజేస్తుంది. దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జి. మధుసూదన్‌రెడ్డి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షఫి అహ్మద్, ఖలీల్‌సాబ్, నిరంజన్‌గోరి షాకీర్, జహంగీర్ నిసార్‌పాషా, అజహర్ జాఫర్, చాంద్‌పాషా, దాదేపల్లి, మౌలాలి, తాహెర్, సుబహాన్ మొహ్మద్ బై గౌస్‌పాషా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వనపర్తి క్రైం,నవంబర్ 17,ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణం సమీపంలోని బాలాజీ డాబా దగ్గర కారు,ఢీకొన్న ఘటనలో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై జగదీశ్వర్ కథనం ప్రకారం కుమారుడు కేషవర్ధన్ హైదరాబాద్ లో చదువుతున్నాడు.శుక్రవారం హైద్రాబాద్‌లో ఉన్న కుమారుడుని చూసేందుకు కారులో వెల్లుతున్న క్రమంలో వెనుకాల నుంచి లారీ ఢీకొనడంతో రేణుకాదేవి (52) మృతి చెందగా, భర్త చిన్నపాటి వెంకటస్వామికి స్వల్ప గాయాలు అయ్యాయి.తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందన్నారు.మృతురాలి అల్లుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

ప్రలోభాలకు గురై రాజ్యాంగం కల్పించిన ఓటును అమ్ముకోవద్దు : జెడ్పీ సీఈఓ, యంసిసి నోడల్ అధికారిని ఊష

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 17 ప్రభాతవార్త: ప్రలోభాలకు గురై రాజ్యాంగం కల్పించిన ఓటును అమ్ముకోవద్దని జెడ్పీ సీఈఓ, యం.సి.సి నోడల్ అధికారిని ఊష హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓటర్లను అవగాహన కల్పించేందుకు జిల్లా స్వీప్ నోడల్ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో రోజుకో మండలంలో యువ ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెలికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ సీఈఓ, యం.సి.సి నోడల్ అధికారిని ఊష మాట్లాడుతూ జన్మినిచ్చిన తల్లి కంటే దేశం చాలా గొప్పదని, భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా తన ఓటును వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఎక్కడైన తమ గ్రామాల్లో ఎక్కడైన ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అంశాలు కనిపిస్తే సి విజిల్ 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని సూచించారు. అదే

విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ఊష

విధంగా నోడల్ అధికారిణి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలక ఆయుధమన్నారు. ఓటు విశిష్టతపై ఓటర్ల ప్రతిజ్ఞ భారతదేశ పౌరలమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతామని,మతం, జాతి,కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాకు ఇప్పుడే తొలిసారి ఓటు హక్కు వచ్చిందని, నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ పోలింగ్ రోజున తప్పకుండా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు మొదటిసారి రావడం చాలా సంతోషంగా ఉందని,ఎలాంటి ప్రలాభోలకుండా గురి కాకుండా తమ ఓటును నచ్చిన వ్యక్తికి ధైర్యంగా ఓటు వేస్తామని విద్యా ర్థులు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్‌షాజహాన్ సుల్తానా, వైస్ ప్రిన్సిపల్ షేక్ ఖాజాబీ, లెక్చరర్లు శైలజ, కోదండ రాములు, రామకృష్ణ, ప్రసాద్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అజ్జు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

● ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ● గుండెపోటుతో బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ అజ్జు మృతి

దేవరకద్ర,నవంబరు17 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర మండలం సోషల్ మీడియా వారియర్ దేవరకద్రకు చెందిన అజ్జు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ అజ్జు శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయ తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల సోషల్ మీడియా వారియర్ అజ్జు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ అజ్జు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మంచి సోషల్ మీడియా వారియర్‌ను కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. బిఆర్ఎస్ పార్టీ కోసం అజ్జు అహర్నిశలు శ్రమించే వాడన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అజ్జుకు నివాళులు అర్పిస్కూ ఒక్కసారిగా ఎమ్మెల్యే ఆల భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెడుతూ ఆయన శ్రీకాంత్ యాదవ్‌ను పట్టుకొని అలాగే కాసేపు ఉండిపోయారు. మృతుడు అజ్జుకు ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

అజ్జుకు బిఆర్ఎస్ నేతల అశ్రునివాళి: దేవరకద్రలో శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ అజ్జు మండలంలోని పలువురు నేతలు మృతుని అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజులతో పాటు కాటన్ ప్రదీప్‌కుమార్‌గౌడ్, కురువ రాందాసు, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


మృతుడు అజ్జు (ఫైల్) కంటతడి పెడుతున్న ఎమ్మెల్యే ఆల

ప్రజాస్వామిక హక్కుల కోసం నిలబడే వారికి మద్దతు ఇవ్వాలి

సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. క్రిష్ణ

నారాయణపేట ప్రతినిధి,నవంబరు17 ప్రభాతవార్త: ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు నియంతృత్వ, మతోన్మాద పాసిస్టు బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎంలను ఓడించాలని సిఐఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. క్రిష్ణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఎన్నికలపై అవగాహన కోసం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఎన్నికల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరుగుతున్న ఎన్నికలు ప్రజల చేతిలో ఒక వజ్రాయుధం లాంటిదని దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద ఫాసిజం నియంతృత్వంతో ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారు. ఇక నిరుద్యోగుల, ఉద్యోగ ఉపాధ్యాయుల విషయంలో మరింత దారుణంగా వ్యవహరించారు. ఖాళీలు నింపలేదు నోటిఫికేషన్లు, పరీక్షలువాటి లీకేజీలు అమ్ముకోవడం, పరీక్షల రద్దుతో నిరుద్యోగుల ఆశలపై నిప్పులు పోశారని మండిపడ్డారు. అందుకే వీళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో మత ఉన్మాదిగా మారిన బిజెపి దీనికి బి టీంగా పని చేస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించాలని, ప్రజాస్వామిక హక్కుల కోసం నిలబడే వారికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కెసిఆర్ రెండు దఫాలుగా గెలిచినా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కెసిఆర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజలు ఈసారి మతశక్తులు అయినా బిజెపి, ఎంఐఎంలను ఓడించాలని, ప్రజాస్వామిక హక్కుల కోసం నిలబడే వారికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కెసిఆర్ రెండు దఫాలుగా గెలిచినా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కెసిఆర్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. ప్రజలు ఈసారి మతశక్తులు అయిన బిజెపి,ఎంఐఎం, నియంతృత్వ బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి తగు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. పై మూడు పార్టీలను ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని ఎంచుకోవాలని వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు ఎ. సలీం, ఎస్. కిరణ్, డివిజన్ నాయకులు సి. భగవంతు, వెంకటిరెడ్డి, చెన్నప్ప, కళ్యాణం రాజు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు డి.శారద, విజయలక్ష్మి, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భాస్కర్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, నాయకులు బాలు, శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎం. కృష్ణ

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అమ్ముకోవద్దు

వనపర్తి క్రైం,నవంబర్17,ప్రభాతవార్త: భారత రాజ్యాంగం కల్పించిన అమూలమైన ఓటు హక్కును అమ్ముకోవద్దని జిల్లా స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి అన్నారు.జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు శుక్రవారం పెబ్బేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,వీరభద్ర డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు పై యువ ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లికంటే భారత దేశం చాలా గొప్పదన్నారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందన్నారు.నేను నా ఓటును తప్పకుండా వేస్తాను ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా నాకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేస్తానని యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ,ప్రతి పౌరుని హక్కుతో పాటు బాధ్యతల పై యువ ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ,కళాశాల ప్రిన్సిపాల్ ప్రదీప్,వీరభద్ర కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ శెట్టి,మిషన్ శక్తిని విభాగానికి చెందిన కౌన్సిలర్ శ్రీవాణి, సుమ,ఎఫ్ ఆర్.ఒ పవన్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ,ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న జిల్లా స్వీప్ నోడల్ అధికారి రామ రామేశ్వర్‌రెడ్డి

ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మక్తల్ ఎస్సై ఆచారి

నారాయణపేట ప్రతినిధి, నవంబరు 17 ప్రభాతవార్త : మక్తల్ టౌన్ ఎస్సై ఆచారి ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సిసి కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎస్సై మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగ తనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాల వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజలు, హెచ్‌సి లాల్‌సింగ్, పిసి నరేష్, హెచ్‌జిలు భాను, శ్రీహరి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పిస్తున్న ఎస్సై

చెరుకు ట్రాక్టర్‌పడి డ్రైవర్ మృతి

నారాయణపేట ప్రతినిధి,నవంబరు 17 ప్రభాతవార్త : డ్రైవర్ అజయ్ యశ్వంత్ కాంబ్లి తండ్రి యశ్వంత్ కాంబ్లి మజ్‌గావ్ గ్రామం, బీడ్ జిల్లా, మహారాష్ట్ర వ్యక్తి బుధవారం రాత్రి 10 గం.లకు మక్తల్‌లోని పంచలింగాల నుండి అప్పరాల వద్ద గల కృష్ణవేణి చక్కెర కర్మాగారానికి రవాణా చేస్తున్న తన ట్రాక్టర్ నం. ఎంహెచ్ 23క్యూ 2390 గల చెరుకు లోడ్ ట్రాక్టర్,నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ట్రాక్టర్ ప్రమాదవశాత్తు రోడ్డుకు కుడివైపున ఉన్న గుంతలోపడిపోగా డ్రైవర్‌ఛాతిపై స్టీరింగ్ నొక్కి, చెరుకు కట్టెలు మీదపడి అక్కడే చనిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రేపటి తరంను దృష్టిలో పెట్టుకుని పనులు చేసాను..

మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నిరంజన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న ఇతర నాయకులు

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 17,ప్రభాతవార్త: రేపటి తరానికి ఉపయోగ పడే విధంగా పనులు చేయడం జరిగిందని బిఆర్ఎస్ అభ్యర్థి.నిరంజన్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రం లోని గాంధీనగర్ లో రాజశేఖర్,రఘు ఆధ్వర్యంలో 150 మంది బీజేపీ యువకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను చూసి ఇంత పెద్ద ఎత్తున యువకులు పార్టీలో చేరడం ఆనందించదిగ్గ విషయమని మీరందరు తమ తమత పనులు చేసుకుంటూ పార్టీలో పని చేయాలని మంత్రి తెలిపారు.సంస్థ ఎంత బలపడితే ఎంత మంది పెరిగితే అంత లాభం ఉంటుందని ఎంత మంది చేరితే ప్రజలకు అంత మంచి జరుగుతుందన్నారు.ఈ 13 రోజుటు కష్టపడి పని చేయాలని రేపు రాబోయేది మన ప్రభుత్వమన్నారు.గత మెజారిటీకి మించి పాత పట్టణం నుండి వస్తది అని ఆశిస్తున్నాన్ని మంత్రి తెలిపారు.జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, కౌన్సిలర్ పాకనాటి కృష్ణ,నాయకులు తిరుమల్,కృష్ణ యాదవ్,మురళి సాగర్,మౌలాలి,జోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పాతపల్లిలో: పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామం నుండి అరవింద్,రాజా వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్,టిడిపి నుండి 50 మంది,చందాపూర్ గ్రామానికి 20 చెందిన కాంగ్రెస్ నాయకులు బీరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో బిఆర్ఎస్ అభ్యర్థి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పెబ్బేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 17 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటువేసే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సమగ్రశిక్ష సమావేశ మందిరంలో ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఎంఈఓలు, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వారి పాఠశాల పరిధిలోని తల్లిదండ్రులు, వారి ప్రాంతంలో నివసించే ఓటర్లకు ఓటుహక్కు ప్రాముఖ్యతను, నవంబర్ 30వ తేదీన నిర్వహించనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా దమ్మీ ఈవీఎల ద్వారా ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించేందుకు అవకాశం ఉందని, అందువల్ల తప్పనిసరిగా ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంతే కాక సామాజిక బాధ్యతగా ఓటర్లందరూ ఓటుహక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల సంఘం ఓటర్లు ఓటు వేసేందుకు వచ్చేవారి కోసం వేచి ఉండేందుకు టెంట్లు, కుర్చీలు, తాగునీరు, మహిళ ఓటర్లు, పురుష ఓటర్లకు వేర్వేరుగా టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నదని,అంతేకాక 80సంవత్సరాలు పైబడినఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు హోంఓటింగ్ విధానాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని, దీంతో పాటు ఎవరైనా దివ్యాంగ ఓటర్లు సాక్ష్యంయాప్ ద్వారా నమోదు చేసుకుంటే వారికి రవాణాసౌకర్యం స